**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ప్రసారార్థం : **విజయవాడ,**

**తేది : 12 డిశంబరు, 2022.**

## అరెస్టులకు ఖండన

సబ్ ఇన్స్పెక్టర్ మరియు పోలీసు కానిస్టేబుల్ అభ్యర్థుల వయోపరిమితి 5 సంవత్సరాలు పెంచాలని డివైఎఫ్ఐ మరియు ఆంధ్రప్రదేశ్ ఉద్యోగ పోరాట సమితి ఆద్వర్యంలో సామరస్యంగా నిరసన తెలియజేయడానికి వెళ్తున్న నాయకులను, నిరుద్యోగ అభ్యర్థులను అరెస్టు చేయడాన్ని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ ఖండిస్తున్నది. తక్షణం వారిని బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నది.

రాష్ట్రంలో ఉన్నత చదువులు చదువుకుని ఉద్యోగాలు లేక లక్షలాది మంది యువతీయువకులు నిరుద్యోగులుగా ఉన్నారు. గత అనేక సంవత్సరాలుగా ప్రభుత్వాలు ఉద్యోగావకాశాలు కల్పిస్తాయని ఆశతో ఎదురు చూస్తూ వయోపరిమితి కూడా దాటిపోతోంది. ఈ మధ్య కాలంలో ఎస్సై, కానిస్టేబుల్ వయోపరిమితి 5 సంవత్సరాలకు పెంచాలని రాష్ట్ర వ్యాప్తంగా అనేక రూపాలలో నిరసన తెలియజేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా తగిన న్యాయం చేస్తామని చెబుతూ హామీలు కురిపిస్తూ నిరుద్యోగులను మోసం చేస్తున్నది. విసుగు చెందిన యువతీయువకులు తమ నిరసన తెలియజేయడానికి వేలాది మంది విజయవాడకు వస్తుండగా మధ్యలోనే పోలీసులు అడ్డుకొని వెనక్కి పంపించారు. కొంతమంది అభ్యర్థులు ధర్నా చౌక్‌లో తమ నిరసన తెలియజేయడానికి వెళుతున్న వారిని ఈరోజు డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వై.రాము, జి.రామన్న, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి.కృష్ణ, ఎన్.నాగేశ్వరరావు, కృష్ణా జిల్లా కార్యదర్శి టి.బాజీ, గుంటూరు జిల్లా కార్యదర్శి కృష్ణకాంత్, పోరాట సమితి నాయకులతోపాటు 60 మందిని అక్రమంగా అరెస్టులు చేసి నున్న, గవర్నరు పేట పోలీస్ స్టేషన్‌లకు తరలించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సమస్య తీవ్రతను గమనించి తక్షణమే ఎస్సై, కానిస్టేబుల్ అభ్యర్థుల వయోపరిమితిని పెంచాలని, ప్రభుత్వ పోస్టులను భర్తీ చేయడానికి వెంటనే నోటిఫికేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాము.

**(వి.శ్రీనివాసరావు)**

రాష్ట్ర కార్యదర్శి